www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | ఆదివారం | 03 నవంబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :06 వెల : 5.00

మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..

నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..

సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,

నియోజకవర్గం జిల్లాల వారిగా విలేకరులు కావలెను.

9032793832 , 8848667610



# సంక్రాంతిలోగా సర్పంచ్ ఎన్నికలు

## మరో నాలుగేళ్లు సీఎంగా రేవంత్ రెడ్డే

- నాలుగేండ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
- వీటితోనే మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి.. ఈ నెల 6 నుంచి 20 వరకు లబ్ధిదారుల ఎంపిక
- రాజకీయాలకు అతీతంగా నిరుపేదలే ప్రాతిపదికగా.. ప్రత్యేక యాప్ ను సైతం రూపొందించాం నాలుగు దశల్లో రూ.5 లక్షలు చెల్లింపు
- కేంద్రంతో ఎలాంటి భేషజాలకు పోము
- ఇండ్ల ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రులనూ ఆహ్వానిస్తాం
- మీడియా చిట్చాట్లో మంత్రి పొంగులేటి

హైదరాబాద్ నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : రాబోయే సంక్రాంతిలోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తవుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సచివాలయంలోని తన చాంబర్ లో శనివారం మీడియా చిట్చాట్లో మాట్లాడిన ఆయన.. ఈ టర్మంతా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డే కొన సాగుతారని తెలిపారు. రెండు రోజులు ఆల స్యమైనా రాజకీయ బాంబులు పేలుతా యంటూ క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రె స్ పార్టీ మరోసారి అధికారంలోకి తీసుకొ చ్చేది ఇందిరమ్మ ఇండ్లేనని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని తెలిపారు. ఇందుకు అనుగుణంగా వచ్చే బడ్జెట్లో నిధులు కేటాయిస్తా మన్నారు. రాబోయే నాలుగేండ్లలో రూ.28 వేల కోట్లతో 20 లక్షల ఇండ్లను నిర్మించను న్నట్టు స్పష్టం చేశారు. నిధుల కొరత ఉన్నా... కేంద్రం, రాష్ట్ర నిధులతో పాటుగా రుణాలు తీసుకొని గ్రీనాచానల్ ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు చెల్లింపులు చేస్తామన్నారు. ఈ నెల6 నుంచి 20వ తేదీలోగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేస్తామన్నారు.

2 లో


# రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బండి సంజయ్ ప్రశంసలు

- చాలా రోజులకు ప్రోటోకాల్ కనిపించిందన్న బండి సంజయ్
- పగలు, పట్టింపులతో సాధించేదేమీ ఉండదని వ్యాఖ్య
- డబుల్ రోడ్డుకు శంకుస్థాపనలో కాంగ్రెస్ ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్న సంజయ్



హైదరాబాద్ నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ప్రశంసలు కురిపించారు. తెలంగాణలో చాలా రోజులకు ప్రోటోకాల్ కనిపించిందన్నారు. పార్టీలకతీతంగా నాయకులు, అధికారులు సంతోషంగా ఉన్నారని, మున్ముందు కూడా ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానన్నారు. పగలు, పట్టింపులతో సాధించేది ఏమీ ఉండదన్నారు. జగిత్యాల జిల్లా మల్యాల క్రాస్ రోడ్డు నుంచి మేడిపల్లి మండలం కాచారం వరకు రూ.25 కోట్లతో డబుల్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో బండి సంజయ్తో పాటు చొప్పదండి ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడూ ప్రోటోకాల్ పాటించలేదని విమర్శించారు. ఎప్పుడు కమీషన్లు దండుకోవడం, కాంట్రాక్టర్లను బెదిరించడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, ఆ తర్వాత అందరూ కలిసి అభివృద్ధి దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులను కేంద్రం మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా సహకారం అందినట్లు చెప్పారు. భవిష్యత్తులో చొప్పదండి నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకువస్తామన్నారు.

# అతిపెద్ద రుణమాఫీ మాదే..





## భాజపా పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ జరిగిందా!?

- బీజేపీ రాష్ట్రాల్లో చీకట్లు.. మా రాష్ట్రంలో వెలుగులు.. అభివృద్ధిలో పరుగులు - 11 నెలల్లోనే 50వేల ఉద్యోగాలు.. 48 గంటల్లోనే రెండు వాగ్దానాల అమలు - ఆపదలో అండగా పేదలకు ఆరోగ్యశ్రీని రూ.పది లక్షలకు పెంచాం - బీఆర్ఎస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు చరమగీతం పాడాం - ప్రధాని విమర్శలకు సీఎం రేవంత్ ఘాటు సమాధానం

హైదరాబాద్ నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరో సా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరి స్తూ ఎక్స్ పోస్టు చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీ విమర్శలకు ఘాటు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లువిరుస్తోంద న్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు వాగ్దా నాలను నెరవేర్చామని.. 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యో గాలు కల్పించామని సీఎం రేవంత్ ఎక్స్లో పోస్టు చేశారు. 'ప్రియమైన నరేంద్ర మోదీ జీ. నా రాష్ట్రం, నా ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలలో అనేక అపోహలు, అవాస్తవాలపై స్పష్టత ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను. డిసెంబర్ 7 న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఆనందం ఆశలు

2 లో

# హామీలు నెరవేర్చండి

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీశ్ రావు



హైదరాబాద్ నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : ప్రజాపాలన అంటే ప్రజా సమ స్యల పట్ల పోరాటం చేస్తున్న ప్ర తిపక్షాల గొంతు నొక్కడమేనా అని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మె ల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్త కాదని, ఎన్ని బెది రింపులకు పాల్పడినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరుపు న ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉం టామని స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉం టామన్నారు. తమ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తోపాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇండ్లు ఎందుకు కూలగొట్టారని ప్రశ్నించినందుకు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై తన కుటుంబ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టినంత మాత్రానా భయపడేది లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో 60, 70 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టేందుకు జాబితాలు సిద్ధం చేసినట్టు తెలిసిందని ఏ ఒక్కరూ భయపడవద్దని మీకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. వరద భాస్కర్ ఇంటికి పోతే అతనిని పోలీస్ వాళ్లు కొట్టారని బాధపడితే అడుగుదామని పోతే

2 లో

# హామీలు నెరవేర్చండి

సీఐ లేరంటే కింద కూర్చున్నాం.. దానికి కూడా కేసు నమోదు చేసారా అంటూ ప్రశ్నించారు. కూలగొట్టిన దివ్యాంగుల ఇండ్లను కట్టివ్వమని కోరినం అదికూడా తప్పా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పన్నపల్లి బ్రిడ్జి నిర్మాణం రెండేండ్లలో పూర్తి చేశాం, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పెద్ద దవాఖాన నిర్మాణం చేశాం. వీటిపై అసత్య ప్రచారాలతో ఎన్నికల్లో ఓడించారు. ఇప్పటికీ అదే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. పేదల పక్షాన అడుగుతున్న వారిపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమాల్లో అనేక కేసులు నమోదు చేసినా జంకలేదు. ఇప్పుడు మీరు పెట్టే కేసులకు బెదిరిపోతామా.. మీ బండారాన్ని బయటపెట్టేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారులు, పోలీసులు కూడా గుర్తెరిగి ప్రవర్తించాలని ఈ ఆయన హితవు పలికారు.

# స్వేచ్ఛగా పని చేయండి



హైదరాబాద్ నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలోని యూనివర్సిటీలను నూటికి నూరు శాతం ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, ఉన్నత విద్యకు సంబంధించి గడిచిన పదేండ్లలో దెబ్బతిన్న వ్యవస్థలను తిరిగి పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత విద్యా మండలికి, వైస్ చాన్సలర్లకు సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ గారితో పాటు అన్ని యూనివర్సిటీల వైస్ చాన్సలర్లు ముఖ్యమంత్రి తో జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విద్యామండలి, వీసీలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఎవరి ప్రభావితంతోనో వైఎస్ చాన్సలర్ పోస్టులకు ఎంపిక జరగలేదు. మెరిట్, సామాజిక సమీకరణల ఆధారంగానే ఎంపిక జరిగింది. బాగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. కొంతకాలంగా యూనివర్సిటీల పట్ల విశ్వాసం సన్నగిల్లింది. తిరిగి వర్సిటీల గౌరవం పెంచే దిశగా పని చేయాలి. యూనివర్సిటీలను 100 శాతం ప్రక్షాళన చేయాలి. గతంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లను విద్యార్థులు యేళ్ల తరబడి గుర్తు పెట్టుకునేవాళ్లు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. యూనివర్సిటీ ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేసి ప్రమాణాలను పెంచే చర్యలు మొదలు పెట్టాలి. అవసరమైతే కన్సల్టెన్సీలను ఏర్పాటు చేసుకొని నివేదిక తయారు చేసుకోవాలి. వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలి. మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్లకి స్వేచ్ఛ ఉంటుంది. ప్రభుత్వ సహకారం ఉంటుంది. తప్పు జరిగితే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సివస్తుంది. యూనివర్సిటీల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపైన దృష్టి సారించాలి. అలాంటి విద్యార్థులను గమనించి కౌన్సెలింగ్ ఇవ్వాలి. సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాలకృష్ణా రెడ్డి, కార్యదర్శి ప్రొ. శ్రీరాం వెంకటేశ్, విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం తో పాటు ఆయా వర్సిటీలకు కొత్తగా నియమితులైన వైస్ చాన్సలర్లు ప్రొ. ఎం. కుమార్ (ఉస్మానియా), ప్రొ. ప్రతాప రెడ్డి (కాకతీయ), ప్రొ. జీఎన్ శ్రీనివాస్ (పాలమూరు), ప్రొ. నిత్యానంద రావు (తెలుగు), ప్రొ. అల్తాఫ్ హుస్సేన్ (మహాత్మాగాంధీ), ప్రొ. యాదగిరి రావు (తెలంగాణ), ప్రొ. అల్దాస్ జానయ్య (జయశంకర్ వ్యవసాయ), ప్రొ. రాజిరెడ్డి (కొండాలక్ష్మణ్ బాపూజీ ఉద్యాన వర్సిటీ), ప్రొ. ఉమేష్ కుమార్ (శాతవాహన), ప్రొ. సూర్య ధనుంజయ (మహిళా వర్సిటీ), ప్రొ. గోవర్ధన్ (బాసర ఐఐఐటీ) ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్ నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. హాస్టల్ మెస్ ఛార్జీలను రూ.3 వేలు పెంచాలని తాము డిమాండ్ చేసినప్పటికీ... రూ.2 వేలు చేస్తారని భావించామని, కానీ రూ.1,500 నుంచి రూ.2,100కు ప్రభుత్వం పెంచడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఈ నిర్ణయంతో అర్థమవుతోందన్నారు. అలాగే హాస్టల్ స్టాఫ్‌ను పెంచడంతో పాటు మౌలిక వసతులు కల్పించడంపై దృష్టి సారించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. పెంచబోయే రిజర్వేషన్లకు న్యాయపరమైన చిక్కులు రాకుండా రాజ్యాంగపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు పెట్టైనా సరే బీసీలకు రిజర్వేషన్లు పెంచాలన్నారు. బీసీలు పోరాడితేనే రాజ్యాంగబద్ధమైన హక్కులు వస్తాయన్నారు.

# సంక్రాంతిలోగా సర్పంచ్ ఎన్నికలు

**దశల వారీగా చెల్లింపులు** మొదటి దశలో ఇండ్ల స్థలాలున్న వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. రెండో దశలో ఇండ్ల స్థలాలు లేని వారికి స్థలంతో పాటుగా ఇంటిని మంజూరు చేస్తామని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక ప్రాతిపదికకు ప్రత్యేకంగా 360 డిగ్రీస్ యాప్ను రూపొందించామన్నారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలే ప్రాతిపదికగా ఎంపిక జరుగుతుందన్నారు. వారి ఎంపికను స్థానిక తహశీల్దారు లేదా ఎంపీడీవో లేదా మండల స్థాయి అధికారి ధ్రువీక రించాల్సి ఉంటుందన్నారు. గ్రామాల్లో లబ్ధిదారులే ఇండ్లను నిర్మించుకో వాల్సి ఉంటుందన్నారు. పట్టణాల్లో ఏజెన్సీల ద్వారా నిర్మించి ఇస్తామని తెలిపారు. గ్రామాల్లో ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని తెలిపారు. ఈ మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో వేస్తామని స్పష్టం చేశారు. నాలుగు దశల్లో ఇంటి నిర్మాణానికి సంబంధించిన మొత్తాన్ని చెల్లిస్తామ న్నారు. మొదట రూ.లక్ష, లెంటల్ లెవల్లో రూ.1.25 లక్షలు, స్లాబ్ దశలో 1.75 లక్షలు, ఇళ్లు పూర్తయ్యాక మరో రూ.లక్ష చెల్లిస్తామన్నారు. ఈ ఏడాది దాదాపుగా ఐదు లక్షల ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు. **ఉచితంగా ఇసుక** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక ఉచితంగా అందిస్తామని మంత్రి తెలిపారు. సిమెంట్, స్టీల్ తక్కువ ధరకు అందించేందుకు కంపెనీ లతో చర్చలు జరుపుతామన్నారు. ఏపీ, కర్ణాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని ఇండ్ల నిర్మాణానికి సంబంధించి వివరాలు సేకరించి ముందు కు వెళ్తున్నామని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి డిజైన్లు ఉండవని తెలిపారు. లబ్ధిదారుల ఇష్టం మేరకు ఇల్లు నిర్మించుకోవచ్చని స్పష్టం చేశారు. కనీసం 400 చదరపు అడుగులు తగ్గకుండా లబ్ధిదారుడు ఇల్లు నిర్మించుకోవాల్సి ఉంటుందన్నారు. అంత కన్నా తక్కువ ఉండకూడదని తెలిపారు. కేంద్రంతో ఎలాంటి భేషజాలకు పోమని, ఎన్ని నిధులు ఇచ్చినా తీసుకుంటామన్నారు. ఇండ్ల ప్రారంభానికి కేంద్రమంత్రులను, ఎంపీలను ఆహ్వానిస్తామని తెలిపారు. కేంద్రం ఇచ్చే నిధులు మినహా మిగిలిన మొత్తాన్నీ రాష్ట్రమే భరిస్తుందన్నారు. మొత్తం రూ.28వేల కోట్ల వరకు అవసరం అవుతాయని, ఇందులో కొంత మొత్తం రుణంగా తీసుకుంటా మని తెలిపారు. అందుకు అనేక సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం 3,500 ఇండ్లు నిర్మించేలా చూస్తామ న్నారు. ప్రతి మండలంలోనూ కనీసం ఒకరు లేదా ఇద్దరు ఏఈలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 16 శాఖలకు చెందిన వారిని సమీకరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తామన్నారు. దేశంలో తెలంగాణ మాత్రమే ఇంత భారీగా గృహ నిర్మాణాలు చేపట్టింద న్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిలిచిపోయిన సుమారు 600 నుంచి 800 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యేందుకు సహకరిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రస్తుత బడ్జెట్లో సుమారు రూ.7,740 కోట్లు కేటాయించా మన్నారు. నందనవనం, మంకాల్ ఇండ్ల సమస్యకు త్వరలో పరిష్కారం చూపిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 75 నుంచి 80 గజాల స్థలాన్ని సమకూర్చి ఇస్తామన్నారు. ఎక్కడైనా కొత్తగా ఇందిరమ్మ కాలనీలు ఏర్పడితే వాటికి కరెంట్, రోడ్లు, డ్రెయినేజి తదితర మౌళిక వసతులను ప్రభుత్వమే సమకూరుస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం మూసివేసిన హౌసింగ్ శాఖను పునరుద్ధరించామని తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలని క్లారిటీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో చిన్న పొరపాటు సైతం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# అతిపెద్ద రుణమాఫీ మాదే

వెల్లువెత్తాయి. దశాబ్దం బీఆర్ఎస్ దుష్పరిపాలన పోయి ప్రజల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే, తెలంగాణ ప్రభుత్వం మొదటి, రెండవ వాగ్దానాన్ని నెరవేర్చింది. అన్ని టీజీఎస్ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రి కవరేజీని విడుదల చేసింది. గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఒక సంవత్సరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 3,43 3.36 కోట్లు ఖర్చు చేశాం. మా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే, మేము రైతులకి భరోసా ఇస్తూ రైతు రుణమాఫీని అమలు చేశాం. 22 లక్షల 22 వేల మంది రైతులు ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా, రాజులా జీవిస్తున్నారు. రూ.2,00,000 వరకు రైతుల రుణాలన్నీ మాఫీ చేయబడ్డాయి. 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు. ఇళ్లకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో మహిళలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉంటే, కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500 కే సిలిండర్ లభిస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా హయాంలో ఇప్పటివరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్లలు జరిగాయి. 42,90,246 మంది లబ్దిపొంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువత కోసం ఉద్యోగ నియామకాలను చేపట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్మెంట్ డ్రైవ్ను నిర్వహించింది. అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను 11 నెలల కంటే తక్కువ సమయంలో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం 50,000 మంది అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించింది. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను విస్మరించింది. దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రం సి పునర్వైభవం తీసుకొస్తున్నాం. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురై, ధ్వంసం చేసిన మా సరస్సులు, నాలాలు విలువైన నీటి వనరులను కూడా మేము పరిరక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం సరస్సు కూడా ఆక్రమణకు గురికాలేదు. అలాగే మేము ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. మేము యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, జవి స్పోర్ట్స్ యూనివర్శిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం బాల్ రోలింగ్ను సెట్ చేశాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానం పై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నామని రేవంత్ రెడ్డి తెలిపారు.

# హైదరాబాద్‌లో గ్రాండ్‌గా సదర్ సంబురాలు




హైదరాబాద్ నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : భాగ్యనగరంలో సదర్ సంబురాలు అంబరాన్నంటాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో సుమారు 40 ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకలు అదిరిపోయాయి. దున్నపోతుల అలంకరణ, వాటి విన్యాసాలు ఆకట్టుకున్నాయి ప్రతి సంవత్సరంలాగే దీపావళి తర్వాత జరిగే సదర్ సెలబ్రేషన్స్ ఈసారి కూడా గ్రాండ్‌గా జరిగాయి. హైదరాబాద్‌తో పాటు నగర శివారులో మొత్తం 40 ప్రాంతాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంజాగుట్ట, ఎల్లారెడ్డి గూడ, ఖైరతాబాద్, కొత్తపేట, బోయిన్ పల్లి, సైదాబాద్‌లో సహా చాలా ప్రాంతాల్లో సదర్ సమ్మేళనాలు జోరుగా సాగాయి. కోట్ల రూపాయల విలువ చేసే దున్నపోతుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.యాదవుల సంస్కృతికి ప్రతీకగా జరుపుకునే ఈ సదర్ ఉత్సవాలను తిలకించేందుకు యాదవులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అలాగే కళాకారుల నృత్యాలు, యాదవుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఇటు హైదరాబాద్ నారాయణగూడలో జరిగిన సదర్ ఉత్సవాలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హాజరయ్యారు. కాసేపు కళాకారుల ఆటపాటలను తిలకించారు. యాదవుల ఐకమత్యాన్ని కొనియాడారు.అలంకరించిన గేదెలతో పెద్ద ఊరేగింపు నిర్వహించే ఈ ప్రదర్శనలో యాదవ సమాజమే కాకుండా లక్షలాది మంది పాల్గొంటారని కేంద్ర మంత్రి రెడ్డి తెలియజేశారు. దీపావళి తర్వాత సదర్ పండుగను జరుపుకుంటారు. ఈ పండగలో సదర్ అనే పేరుతో గేదెల ఊరేగింపు నిర్వహిస్తారు. ఇక్కడ ప్రతి ఒక్కరి ఆనందం కోసం ప్రజలు ప్రార్థిస్తారు. ప్రతి ఒక్కరికి మంచి జరగాలని.. పాలు సంవృద్దిగా దొరకాలని కోరుకుంటారు.

# రెండో దశకు గ్రీన్ సిగ్నల్ కొత్తగా 5 మార్గాల్లో హైదరాబాద్ మెట్రో




హైదరాబాద్ నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : హైదరాబాద్ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మెట్రో రెండో దశ పనులకు శ్రీకారం చుట్టింది రేవంత్ రెడ్డి సర్కార్. ఇందుకోసం ప్రభుత్వం పరిపాలనా అనుమతులు జారీ చేసింది. రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణం చేపట్టేందుకు అనుమతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో 196ని జారీ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రెండో దశ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.24,269 కోట్లు కాగా.. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.7,313 కోట్లను వెచ్చించనుంది. ప్రస్తుతం నగరంలో కొత్తగా 5 మార్గాల్లో మెట్రో రెండో దశ పనులు చేపట్టనున్నారు. కారిడార్ 4లో నాగోలు- శంషాబాద్ విమానాశ్రయం వరకు 36.8 కిలో మీటర్లు, కారిడార్ 5లో రాయదుర్గ- కోకాపేట వరకు 11.6 కిలో మీటర్లు, కారిడార్ 6లో ఎంజీబీఎస్ నుంచి చాంద్రయాణగుట్ట వరకు 7.5 కిలో మీటర్లు, కారిడార్ 7లో మియాపూర్ నుంచి పటాన్ చెరువు వరకు 13.4 కిలో మీటర్లు, కారిడార్ 8లో ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు 7.1 కిలో మీటర్లు నిర్మించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రెండో దశలో మొత్తం 116.4 కిలోమీటర్లు మెట్రో రైలు మార్గాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. అయితే అందులో మొదటగా పార్ట్ ఏ కింద 76.4 కిలోమీటర్ల మార్గానికి పరిపాలన అనుమతులు మంజూరు

# వీరశైవ సాహిత్య సదస్సుకు తరలిరండి



సదాశివపేటనవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : శ్రీశైల సూర్య సింహాసనాదీశ్వర శ్రీ శ్రీ శ్రీ 1008 జగద్గురువులో డాక్టర్ చెన్నా సిద్ధపండితరాధ్య శివాచార్య వాహ స్వామి వారి ఆశీస్సులతో షటస్థల బ్రహ్మ శివాచార్య మహాస్వాముల పూజ శ్రీ స్వాముల నేతృత్వంలో వీరశైవ సమాజం ఎడ్ల బజార్ వారి ఆధ్వర్యంలో 3-11-2024 ఆదివారం ఉదయం 9:30 నుంచి 5:00 వరకూ నిర్వహించబడుతున్న వీరశైవ సాహిత్య సదస్సుకు అందరూ కూడా తరలి రావాలని వీరశైవ సమాజం, ఎడ్ల బజార్ అధ్యక్షులు గందిగే రాజు అన్నారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో శ్రీశైల జగద్గురువు సాన్నిధ్యంలో నిర్వహించబడే సాహిత్య సదస్సు సదాశివపేట పట్టణం వీరశైవ సమాజం ఎడ్ల బజారు వారి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహించడం జరుగుతుందని వర్కింగ్ ప్రెసిడెంట్ అన్మిశెట్టి జయప్రకాష్ అన్నారు. ఈ సదస్సులో ప్రమూఖ వక్తలు, ప్రవచన కర్తలచే ప్రవచనం, పత్ర సమర్పణాది కార్యక్రమాలు ఉంటాయని ఈ కార్యక్రమంలో పూజ్య గురువులు స్వాములు పాల్గొట్టారని అని సమాజం నిర్వాహకులు తెలియజేశారు.

## వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ చౌటాకూర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్**




పుల్కల్,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దలారూలకు విక్రయించకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించుకొని అధిక లాభాలు పొందాలని ఆయన అన్నారు. శనివారం నాడు మండల పరిధిలోని దార్ధన్ పల్లి గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కావున ప్రతి రైతు ఇట్టి కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించుకొని అధిక లాభాలు పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి రాములు, మక్సుద్ అలీ, ఈశ్వర్ గౌడ్, గోవర్ధన్, ఏ వన్ పాషా, భానుచందర్, శ్రీహరి, కృష్ణ, కాంత్, సాజిద్, రసూల్, దేవదాస్ పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు

- దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల షెడ్యూల్ ప్రకటించాలి
- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్




సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం సుందరయ్య భవనం లో జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ దళితుల సంక్షేమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి సరిగ్గా లేదని దళితుల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడంలో విఫలం అవుతున్నారని అన్నారు. దళితుల సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. ప్రధానమంత్రి మోడీ చెప్పే ఒకే దేశం ఒకే ఎన్నిక రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. రాజ్యాంగం రిజర్వేషన్ల రక్షణ లౌకిక ప్రజాస్వామ్యం విలువల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిందని ప్రభుత్వం వచ్చి ఏడాది దగ్గరికి వస్తున్న హామీ హమలు మొదలు కాలేదని అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితుల ఆర్థిక అభివృద్ధికి ఉపాధి కల్పనకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోవు కాలంలో దళితుల సమగ్ర అభివృద్ధి కోసం సంఘం తరపున పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, మల్లేశం, రాజు, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్ దాసు, జిల్లా కమిటీ సభ్యులు దత్తు, జయరాం, ప్రవీణ్, మహేష్, నరేష్, మహేష్, నాయకులు నాగరాజు, ఆనంద్,దశరథ్, రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుడుల పై కేసు నమోదు



నారాయణఖేడ్,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : దీపావళి సందర్భంగా పట్టుబడిన 49 మంది పై 5 కేసులు నమోదు చేసి వారి నుండి మొత్తం 94920 రూపాయలను స్వాధీన పర్చుకోవడం అయినది. మండల పరిధిలో ఎవరైనా పేకాట ఆడితే నారాయణఖేడ్ పోలీస్ వారికి ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా పి ఎస్ నెం 8712661853, నెంబర్ కు తెలియజేయగలరు. మీ యొక్క వివరాలు గ్యోపంగా ఉంచు తాము.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



సంగారెడ్డి కరస్పాండెంట్,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. శనివారం సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది మండలంలోని ఆరుట్ల, చిద్రుప్ప, సంగారెడ్డి మండలంలోని కులబ్ గూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి సన్నరకాలు, దొడ్డు రకాలకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. సన్నరకాలకు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తేనే బోనస్ లభిస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్, మాజీ ఎంపీపీ చెర్యాల ఆంజనేయులు రఘుగౌడ్, లక్ష్మారెడ్డి, ప్రవీన్ కుమార్, మోతిలాల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడండి

**- అడిషనల్ కలెక్టర్ కు వినతి**



సంగారెడ్డి కరస్పాండెంట్,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి పట్టణంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ డిమాండ్ చేశారు. శనివారం రాంచందర్ రెడ్డి నగర్ కాలనీ వాసులతో కలిసి ప్రభుత్వ భూమిని కాపాడాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలోని రాంచందర్ రెడ్డి నగర్ కాలనీలో 403 సర్వే నంబర్లు కొందరు ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రారెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



కొండాపూర్,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : కొండాపూర్ మండలం అనంతసాగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అమినోదిన్, వాహిద్ తల్లి మృతి చెందింది. భాదిత కుటంబాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పరామర్శించారు. తల్లి మృతి పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చింతల్ చెరువు రాజు తండ్రి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పరామర్శించారు. వారి కుటుంబాలకు బిఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష్యులు విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, రుకుమోద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షులు రాములు, మైనార్టీ అధ్యక్షులు జాలిల్, భూపాల్ గౌడ్, అజాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోని మూఢనమ్మకాలు వీడాలి



నర్సాపూర్,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడాలని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ కృష్ణ, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మమత, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

- తాలు పేరుతో కోతలు విధించడానికి వీలు లేదు
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





సంగారెడ్డి కరస్పాండెంట్,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో తక్షణమే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డీఎస్.చౌహన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్ధవంతంగా ధాన్యం సేకరణ జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు రూ.500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ధాన్యం శుభ్రపరిచే ప్యాడీ క్లీనర్లు, క్యాలిపర్స్ ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన సమకూర్చాలన్నారు. తాలు, తప్ప పేరుతో రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలలో కోతలు అమలు చేయకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాతే కాంటా చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోపు చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపుకల్లెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, జిల్లా సహకారశాఖ అధికారి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యం ఎల్ సి ఎన్నికల బరిలో టీయస్ఎఫ్ అధ్యక్షులు న్యాయవాది లంటు చంద్రశేఖర్



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ (మెదక్, నిజామాబాదు, ఆదిలాబాద్, కరీంనగర్ ) నియోజకవర్గం ఎన్నికల్లో తెలంగాణ సోషల్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు, సామజిక కార్యకర్త, న్యాయవాది లంటు చంద్రశేఖర్ పోటీకి ఏర్పాట్లు చేసుకుంటున్నారని సమాచారం. ఇప్పటికే ఓటర్ నమోదు కార్యక్రమాలల్లో చురుగా పనిచేస్తున్నారు. తన అనుచరులతో వివిధ కార్యక్రమంలతో పాటు ఓటు నమోదు వేగవంతం చేశారు. ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ సంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాది గా సేవలు అందిస్తున్నారు. విద్యార్థి ఉద్యమ నేపథ్యం, నిరుద్యోగ ఉద్యమాలు, విద్యార్థుల, యువకుల, ప్రజల, చైతన్య కార్యక్రమలు పలు సేవకార్యమలతో జిల్లా ప్రజలకు సూపరిచితులే. నిరుద్యోగ పట్టభద్రుల సంక్షేమమే లక్ష్యగా పలు పోరాటాలు చేశారు. గతంలో ఉచిత విద్య, వైద్య, ఉపాధి లక్ష్యం కై అనేక కార్యక్రమలు చేపట్టారు. ఎన్నికల్లో బలంగా ప్రభావం చూపే ఆవకాశం ఉంది. గెలుపే దిశగా తెలంగాణ సోషల్ ఫోరమ్ (తియస్ సెఫ్ ) కదులుతుంది.

# గొమాతను పూజిస్తే...సకల దేవతలను ఆరాధించినట్లే...

- జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు మహేశ్వర సిద్ధాంతి
- జోగిపేటలో శ్రీకృష్ణ గొశాల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



అందోల్,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : గొమాతను పూజిస్తే...సకల దేవతమూర్తులను ఆరాధించినట్లేనని, ప్రతి ఒక్కరూ రోజు గొమాతను దర్శించుకొవాలని జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు మహేశ్వర సిద్ధాంతి సూచించారు. శనివారం జోగిపేటలోని శ్రీ కృష్ణ గొశాల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి ముందు ఒక గొమాతను ఉండాలని, ప్రతి గ్రామంలో గొశాల ఉంటే ఆ గ్రామంలో సకల సంపదలు కలుగుతాయన్నారు. గొమాత దర్శనం నిత్య జీవితంలో ఒక భాగం కావాలన్నారు. గొమాతను పూజించడం, దర్శించడం వలన జ్ఞానం పెరుగుతుందని, మానసీక ప్రశాంతత లభిస్తుందన్నారు. గొమాత సకల కార్యాలకు శుభప్రదమని, గోవు అందరికి తల్లిలాంటిదన్నారు. రోగనివారణ సంపద కలిగిన ఏకైక ప్రాణి గోమాతేనని, ఆవుపేడ, గొమూత్రం, పాలు, పెరుగు, నెయ్యి వంటివి సకల రోగాలను నయం చేసేలా పనిచేస్తాయన్నారు. గొమాతలో లక్ష్మిదేవి ఉంటుందని, గోవును పూజిస్తే సిరి సంపదలతో పాటు, అధ్యాత్మిక భావన పెరుగుతుందన్నారు. గొమాతను ముందుగా వెనుక భాగాన్ని దర్శించుకొవాలని ఆయన తెలిపారు. జోగిపేటలో గొశాలను ఏర్పాటు చేయడం సంతోషమని, ఇక్కడి ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. శ్రీకృష్ణ గొశాల ద్వితీయ వార్షికొత్సవం సందర్భంగా దంపతుల చేత ఉదయం దేవయజ్ఞం నిర్వహించారు. గొమాతలను అలంకరించి ప్రత్యేక పూజ కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో చేపట్టారు. మహిళ భక్తులు భక్తి పాటలను పాడారు. జోగిపేటకు చెందిన వ్యాపారి సురోత్తమ్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారుగా వెయ్యి మందికి పైగా అన్న కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం గోశాలకు విచ్చేసిన ప్రముఖులకు, సేవకులకు, గొశాల నిర్వహణకు సహకరించిన ప్రతిఒక్కరికి ఘనంగా సన్మానించి, గొమాత చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గొశాల వ్యవస్థాపకుడు ఆకుల గోపాల్, కమిటీ అధ్యక్షుడు పురంలక్ష్మణ్, ప్రధాన సభ్యులు బెలూరి రవీందర్, బాణాల మధు, ఎం.వినయ్, గొలి పద్మ- విజయ్, కాసాల నాగమణి-వెంకటేశం, గజ్వాడ రాజు, ఆకుల నవాజ్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భిక్షపతి, కౌన్సిలర్‌లు రంగ సురేష్, డి.శివశంకర్, మాజీ మార్కెట్ చైర్మన్‌లు ఎం.మల్లిఖార్జున్, డీబీ.నాగభూషణం, మాజీ ఎంపీపీ రామాగౌడ్, లయన్స్ క్లబ్ జిల్లా సెక్రటరీలు డాక్టర్ అనంతరెడ్డి, అకుల రాంబాబు, మాజీ వార్డు మెంబర్ పి.ప్రవీన్ , నాయకులు చిట్యాల మధు, గుర్రం కృష్ణ, చాపల వెంకటేశం, సందీప్‌గౌడ్, రంగ కిషన్, సంపత్, ప్రేమ్‌కుమార్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణనతో సామాజిక న్యాయం

- రాజకీయంగా బీసీలకు పెరగనున్న అవకాశాలు
- ఆర్థిక సర్వేతో ఉపాధి కల్పనకు ప్రణాళిక
- కాంగ్రెస్ కార్యకర్తలు కంకణబద్ధులై కుల సర్వే ను సహకరించాలి
- ఆవుల రాజిరెడ్డి







నర్సాపూర్,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, బీసీ కులగణనతో బీసీలకు అన్ని అంశాలలో అవకాశాలు పెరుగుతాయని పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేతో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వేతో సేకరించిన వివరాలతో ప్రజల ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు. బీసీ కుల గణన తర్వాత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెరిగి రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తెలంగాణ లోని అన్ని వర్గాలకు మేలు చేకూర్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుల నిర్ణయం పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కులగణన తర్వాత సంక్షేమ పథకాలు మరింత వేగవంతమై అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అభివృద్ధి అందుతుందని హామీ ఇచ్చారు. ఈ కులగణన కార్యక్రమని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గడపకు చేరవేయాలని అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, వివిధ మండల, బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ గ్యారంటీ ఇచ్చి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : బ్యాంక్ గ్యారంటీ మరియు అండర్ టేకింగ్ అందజేసి వీలైనంత తొందరగా ధాన్యం దిగుమతి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ మిల్లర్లకు సూచించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైసు మిల్లర్లతో జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు, దిగుమతి పై తగు సూచనలు సలహాలు జారీ చేశారు. జిల్లాలో ధాన్యం కోతలు ప్రారంభం అయ్యి, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన దృష్ట్యా జిల్లాలోని మిల్లర్లు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించి బ్యాంక్ గ్యారంటీ , అండర్ టేకింగ్ అందజేయాలని సూచించారు. జిల్లాలో రైతుల ధాన్యం వచ్చి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నదని, ఆకల వర్షాలు కూడా రైతులపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన ధాన్యం దిగుమతి ప్రారంభించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నాగేశ్, జిల్లా మేనేజర్ హరి కృష్ణ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సురేశ్ రెడ్డి, మిల్లర్లు పాల్గొన్నారు.

# కళా ఉత్సవ్ స్టోరీ టెల్లింగ్

- జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక






మెదక్,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : కళా ఉత్సవ్ రాష్ట్ర స్థాయి స్టోరీ టెల్లింగ్ పోటీల్లో మెదక్ జిల్లా చందంపేట ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని హర్షిత ప్రథమ స్థానం దక్కించుకొని జాతీయ స్థాయికి ఎంపికైంది. రెండు రోజులపాటు హైదరాబాదులో జరిగిన కళా ఉత్సవ్ పోటీల్లో డ్యాన్సులో ఐశ్వర్య గ్రూప్, వాయిద్యాల పోటీల్లో అఖిల్ కు ప్రోత్సాహక బహుమతులు పొందారు. విద్యాశాఖ అదనపు డైరెక్టర్ రాజీవ్ మొమెంటో, నగదు అందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కళా ఉత్సవ్ కమిటీ సభ్యులు అంజాగౌడ్, మాధవరెడ్డి, వంశీకృష్ణ, గైడ్ టీచర్లు మాధవి, ప్రభు, రహీం ఉన్నారు. జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల జిల్లా విద్యాశాఖాధికారి రాదాకిషన్, ఏఎంవో సుదర్శన మూర్తి, మండల విద్యాధికారి పుష్పవేణి అభినందించారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





మెదక్,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకం కింద వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర పాఠశాల విద్య సంచాలకులు నరసింహారెడ్డి, రాష్ట్ర వయోజన విద్య సంచాలకులు ఉషారాణి తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉల్లాస్ పథకం కింద అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి హాజరై మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ సిస్టం కింద మెదక్ జిల్లాలో వయోజనులను అక్షరాసులుగా చేసే లక్ష్యం కాగా, ప్రతి ఐదుగురి వయోజనులకు ఒక వాలంటరీ చొప్పున వాలంటీర్ల ద్వారా వయోజనులను అక్షరాస్యులుగా చేయనున్నట్లు తెలిపారు. దీనికిగాను సంబంధిత శాఖల అధికారులతో జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేసి ప్రతి పక్షం రోజులకు ఒకసారి సమీక్షించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ, కుటుంబ సంక్షేమం తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉల్లాస్ పథకం లక్ష్యమన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ, జిల్లా సమైక్యలు సుదర్శన్ మూర్తి, సతీష్ కుమార్, వయోజన విద్య అనిల్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**- మైనం పల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన డాక్టర్ విజయ్ కుమార్**

మెదక్,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : ఉన్నత విద్యావేత్త, తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక కార్యకర్త, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కి దగ్గరి అనుచరుడు జవ్వాజి విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ద్వారకా గార్డెన్ లో జరిగిన కులగణన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ లో చేర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కోదండరాం తో పాటు అనేక పర్యటనలు చేస్తూ అనేక జిల్లాల్లో ఉద్యమాల్లో పాల్గొని నా పై కేసులు కూడా మోస్తున్న అని అన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భారత దేశంలో అనేక విశ్వవిద్యాలయాల్లో జాతీయస్థాయి సదస్సులో ప్రసంగించిన అని తెలిపారు. విద్యావేత్త, చరిత్ర అధ్యాపకునిగా అంతర్జాతీయ సదస్సు హైదరాబాద్ లో జరిగితే దాంట్లో కూడా ఉత్తమ అవార్డు అందుకున్న అని గుర్తు చేశారు.



తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరులకు అంకితంగా 24 గంటలు నాన్ స్టాప్ టీచింగ్ చేసి 16 వరల్డ్ రికార్డ్స్ సాధించిన అని అన్నారు. దానిని గుర్తించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 2 తేదీన ఆవిర్భావ వేడుకలకు రావాలని మెదక్ కలెక్టరేట్ నుంచి నాకు ఆహ్వానం కూడా పంపించడం జరిగింది అని అన్నారు. నా గ్రామం లోని గ్రామ పెద్దలు, యువత కోరిక మేరకు రాజకీయాల్లోకి రావాలని కోరితే తన డిగ్రీ కళాశాల అధ్యాపక పదవికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వస్తున్నాను అని గుర్తు చేశారు. సుమారు ఆరు నెలల కాలం నుండి గ్రామంలో పలు సంక్షేమ కార్యక్రమాల్లో తన వంతు సహాయం అందిస్తూ అందరిలో ఒకడిగా కలిసిపోయి ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తున్న అని తెలిపారు. అవినీతిని ఏక్కడ కూడా తావివ్వకుండా నిజాయితీగా ధైర్యంగా ప్రజలకు మద్దతుగా నేను వస్తానని అన్నారు. నా నాయకత్వానికి నిదర్శనమే వరంగల్ కాకతీయ యూనివర్సిటీ 2010-2012 అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టాడు. ఇప్పటివరకు మెదక్ జిల్లా నుంచి ఎవరు కూడా కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షునిగా ఎన్నుకోబడలేదు. గుర్తు చేశారు. రెండు సంవత్సరాలు యూనివర్సిటీలో అనేక ఉద్యమాలు చేస్తూ అరెస్టులైన ఎన్ని కేసులు పెట్టిన భయపడలేదన్నారు. మా ఫరీద్ పూర్ గ్రామస్తులు మోడబోయన శ్రీనివాస్, గట్టు రాములు, దేవ సహాయం, చింతల రాములుతోపాటు అనేక మంది కాంగ్రెస్ లో చేరారు

# ఇంటింటి కుటుంబ సర్వేకు అన్ని విధాలుగా సన్నద్ధం

సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై ఈ నెల 06 నుండి చేపట్టనున్న ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని అన్ని విధాలుగా సన్నద్ధం చేశామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఇంటింటి సర్వే ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. నిర్ణీత కాల వ్యవధి లోపు ఇళ్ల జాబితా (హౌజ్ లిస్టింగ్) రూపకల్పన ప్రక్రియను పూర్తి చేసి ఎన్యుమరేషన్ బ్లాక్ లను పక్కాగా గుర్తించాలన్నారు. తదనుగుణంగా పూర్తిస్థాయిలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సర్వేలో భాగస్వాములు చేయాలని, ఏకకాలంలో సర్వే, డేటా ఎంట్రీ సమాంతరంగా జరిగేలా చొరవ చూపాలన్నారు.





జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ఏ ఒక్క నివాస గృహం సైతం తప్పిపోకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని అన్నారు. సర్వే సందర్భంగా సేకరించిన ఆయా కుటుంబాల స్థితిగతులకు సంబంధించిన వివరాలను వెంటనే ఆన్లైన్ లో నిక్షిప్తం చేసేలా సరిపడా సంఖ్యలో డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందన్నారు. ఎన్యుమరేటర్లు, పర్యవేక్షకులు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించామని, జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాల్లో పక్కాగా సర్వే నిర్వహించేలా సన్నద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై కీలక సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావులేకుండా ఎన్యూమరేటర్లు పక్కాగా సర్వే నిర్వహిస్తూ, ఆయా కుటుంబాలకు సంబంధించిన సమగ్ర వివరాలు సేకరించేలా చూడాలన్నారు. సూపర్వైజర్లు సర్వే తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను నిశితంగా పరిశీలించాలని, తప్పులు లేకుండా ఆన్లైన్లో వాటిని నమోదు చేయించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## 15మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన నర్సింగ్ కళాశాలలో

**- మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**- నర్సింగ్ కళాశాలలో తరగతుల ప్రారంభానికి ఏర్పాట్లు పై సమీక్ష నిర్వహించిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి ఇప్పటికే క్లాసులు ప్రారంభమైన మెడికల్ కళాశాలలకు అనుబంధంగా 15 నర్సింగ్ కళాశాల లలో అడ్మిషన్ల ప్రక్రియ, తక్షణం సమకూర్చాల్సిన మౌలిక సదుపాయాల కల్పనపై సుదీర్ఘంగా రాష్ట్ర వైద్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డా. క్రిస్టినా జడ్ చోంగ్తు, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్. వి. కర్ణన్, రాష్ట్ర వైద్య సేవల మౌలిక సదుపాయాల కల్పన సంస్థ ఎండి హేమంత్ సహాదేవ్ రావు తో కలిసి సమీక్షించారు.

# ఒకే కుటుంబానికి చెందిన నలుగురి దుర్మరణం









సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటన మనోహరాబాద్ మండల పరిధిలోని పోతారంలో ఈ దుర్ఘటన చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పోతారం గ్రామానికి చెందిన మన్నె కుమార్ భార్య లావణ్య (35) తన ఇద్దరు పిల్లలు సహస్ర (10), శాన్వి (6)లతో కలిసి బావ అయిన మన్నె ఆంజనేయులు (50)తో ద్విచక్ర వాహనంపై శభాష్‌పల్లి వైపు వెళ్తున్నారు.గ్రామ శివారులోని ప్రాణ ఫుడ్స్ పరిశ్రమ వద్ద రోడ్డుపై ధాన్యం కుప్పలు ఎదురుగా ఉండడం.. వాటిని తప్పించబోయారు. అయితే, ఎదురుగా వేగంగా వస్తున్న ట్రాక్టర్ బైక్‌ను వేగంగా ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న నలుగురు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి కారణం రహదారిపై వడ్లకుప్పలు పోయడమే కారణమని పేర్కొంటున్నారు. ఒక వైపు వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురిని బలి తీసుకుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : పెద్ద చింతకుంట గ్రామంలో సుభాష్ గౌడ్ వయస్సు (32 ) ఆరోగ్య సమస్యతో మృతి చెందాడు. అతనికి ఇద్దరు కుమారులు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అతని అమ్మ నాన్నను, భార్య పిల్లలను



# కొల్కూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి

సదాశివపేట,నవంబర్ 03 ( మెతుకు సీమ న్యూస్) : కొల్కూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి శనివారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతం లోని వారు ఈ వడ్ల కొనుగోలు కేంద్రాలను ఉపయోగించు కోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మెన్





ప్రభు ,తహశీల్దార్ సరస్వతి ,అగ్రికల్చర్ ఏ ఓ ,ఆర్ ఐ గంగాధర్ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న ,మాజీ కోపరేట్ ఛైర్మెన్ మాణిక్ రెడ్డి, నిజంపుర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, శైలెందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు సత్యన్న ,నర్సింహారెడ్డి అలాగే నిజాంపుర్,కొల్కుర్ రైతులు